:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: **(16.10.2020)**

**01.** పల్లవి : ఆదిశేషునిపైన అలరేను చూడరే ।
మోదమున మలయప్ప మొదటి వాహనమనుచు ॥ ॥ ఆదిశేషుని ॥

**02.** అనుపల్లవి : ఏడు కొండల వానికి ఏడైన తలలతో ।
ఈడు లేని బంగారు మేనితో మెరసేటి ॥ ॥ ఆదిశేషుని ॥

**03.** చరణం : ఇలనెల్ల తలలపై ఇంపుగా మోయుచు ।
కుల పర్వతము నెల్ల కుదురుగా నిలిపి ।
జల రాసులను అవలీలగా తలదాల్చి ।
వలరాజు తండ్రికి వర వాహనమ్మైన ॥ ॥ ఆదిశేషుని ॥

**04.** చరణం : నిత్య శూరులలో నిఖిల దేవతలందు ।
ఇతడొక్కడే మేటి ఇకలేరు సాటి ।
జలజాసనుని కడు దీక్షతో మురిపించి ।
బ్రహ్మోత్సవమున ముందుగా నిలిచె ॥ ॥ అదిశేషుని ॥

- - -